# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 10 మార్చి 2024


## ఎంపీ మేడా రఘునాథరెడ్డిని కలిసిన రాజంపేట నేతలు

**రాజంపేట అర్బన్ మార్చి 9, ప్రభాతవార్త**




రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డితో రాజంపేట నేతలు శనివారం భేటీ అయ్యారు. రేణిగుంట ఎయిర్‌పోర్టులో ఆయనను రాజంపేట మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ యోగీశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్ పూళ్ల వెంకట రమణా రెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రాముయాదవ్, తాళ్లపాక మాజీ ఎంపిటిసి వేఖర్‌రాజు, మధుసూదన్‌రెడ్డి ఒంటిమిట్ట నేతలు కిశోర్‌రెడ్డి, నరసిం హారెడ్డి కలిశారు. రాజంపేటలో ప్రస్తుతం నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వంపై పార్టీ ఆయకులతో మాట్లాడారు. మండలంలోనూ పరిస్థితి పార్టీ నాయకులతో చర్చించారు. విస్తృతంగా ప్రచారానికి సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు.

## 11న ముఖ్యమంత్రి జిల్లా పర్యటన

**పులివెందుల, మార్చి 9, ప్రభాతవార్త**



ఈనెల 11న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాలో పర్యటించనున్న దృష్ట్యా పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టరు విజయరామరాజు అధికారులను ఆదేశించారు. పులివెందులలోని డాక్టర్ వైఎస్ఆర్ మెడికల్ కాలేజి, జీజీహెచ్‌లోని ఓపీ, ఐపీ, ఆపరేషన్ థియేటర్లు, ఎక్స్ రే, ఫార్మసీ బ్లాకులు, అరటి ప్యాక్‌హౌస్, మినీ సెక్రెటేరియట్, బోలేవార్డు, షాపింగ్ కంప్లెక్స్, గాంధీ సర్కిల్, ఉలిమెళ్ల లేక్ ఫ్రంట్, ఆదిత్యా బిర్లా గార్మెంట్స్, బాకరాపురం, సంయూగ్లాస్ సమీ పంలోని హెలిప్యాడ్, ఇతరత్రా వాటిని పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, ఆయా శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టరు విజయరామరాజు పరిశీలించారు. సీఎం పర్యటించే ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు, తాగునీటి వసతి, ఇతరత్రా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రారంభోత్సవాల వద్ద ప్రోటో కాల్ మేరకు కట్టుదిట్టమైన భద్రత చర్యలు ఉండాలని అధికారులను కలెక్టరు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ వరప్రసాద్, ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, ఆర్డీవో వెంకటేషు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైసిపి అబద్దాలను మైనార్టీలు నమ్మరు

### – మైనార్టీలకు మండిపల్లి కుటుంబానికి ఆత్మీయ అనుబంధం





**రాయచోటిటౌన్, మార్చి 9, ప్రభాత వార్త :**

రాయచోటి నియోజకవర్గంలో ముస్లీం మైనార్టీ సోదరులు వైసిపి నాయకుల అబద్దాలు నమ్మరని రాయచోటి నియోజకవర్గం టిడిపి అభ్యర్థి మండిపల్లి రాం ప్రసాద్‌రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణంలో శనివారం ప్రజా బలాన్ని పెంపొం దించే విధంగా తమ రాజీయ చాతుర్యంతో పట్టణంలో ప్రధానంగా ఉన్న ముస్లీం పెద్దలను, ప్రముఖులను ఆత్మీయంగా సమావేశాలు నిర్వహిస్తూ ప్రతి రోజు వాణిజ్య, సముదాయాలు, యాజమానులనఉ ఆత్మీయంగా కలిసి తమ మద్దతు ను అభ్యర్థిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా రాయచోటి పట్టణం జామియా ఫ్రూట్ మార్కెట్‌లోని మండీ వ్యాపారులతో మర్యాదపూర్వకంగా అందరినీ ఆత్మీయంగా కలిసి ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. పట్టణం లోని పండ్ల వ్యాపార సంబంధ సమస్యలపై ఆరా తీశారు. తనను గెలిపిస్తే ప్రతి వ్యాపార యజమాని తమ వ్యాపార కార్యకలాపాలను ఎటువంటి సమస్యలు, ఒత్తిడి లేని వ్యాపార లావాదేవీల కేంద్రంగా రాయచోటిని అభివృద్ధి పథంలో నడిపి స్తానని హామీ ఇచ్చారు. సమయానుగుణంగా వాడుకొని నమ్మించి మోసం చేసే కుటుంబం మండిపల్లిది కాదని, ఇక్కడి వ్యాపారస్తులు మండిపల్లి కుటుంబీకులతో అన్నదమ్ములవలె ఉండేవారమని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ముస్లీం లకు ప్రభుత్వ ప్రసూతి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని, మెటర్నటీ ఆసుపత్రి కోసం అవసరమైతే తనవంతు సహాయంగా కోటి రూపాయలు సొంత నిధులు ఖర్చు చేస్తానని హామీ ఇచ్చారు. అధికారం ఉన్నా లేకున్నా అనునిత్యం ప్రజా సేవకే తమ జీవితం అంకితమని స్పష్టం చేశారు. వ్యాపారస్తులు, యజమానులు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తమ మద్దతు ఖచ్చితంగా మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి ఉంటుం దని, మరోసారి అబద్దాలను నమ్మి మోసపోయేందుకు తాము సిద్ధంగా లేమని తెలిపారు. అనంతరం మండీ వ్యాపారస్తులందరూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రాంప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేశారు. వీరిని మండిపల్లి కండువా కప్పి టిడిపిలోకి సాదరంగా ఆహ్వానించారు. రానున్న రోజుల్లో టిడిపి లోకి మరిన్ని చేరికలు ఉంటాయని మండిపల్లి స్పష్టం చేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాష, జాఫర్ వలి, మనోహర్‌రెడ్డి, మండీ ఇస్మాయిల్ జుల్, ఫక్రుద్దీన్, ఎస్‌కెబి అంజద్, మండీ ఖదీర్, బిలాల్, అఖిల్, చిన్న మగ్బూల్, రూహుల్లా, సికిందర్, సాబిర్, సమీవుల్లా, షకీల్, సాద్ ఇలియాస్, నాయుడు పలువురు పాల్గొన్నారు.

# చెన్నముక్కపల్లెను అన్నిరంగాల్లో అభివృద్ధి చేశాం

### – రూ. 3.27 కోట్ల పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

**రాయచోటిటౌన్, మార్చి 9, ప్రభాత వార్త :**

సీఎం జగన్, ఎంపి మిథున్‌రెడ్డి, సిఎం కార్యదర్శి ధనుంజయరెడ్డిల సహకారంతో చెన్నముక్కపల్లె గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే కాంత్‌రెడ్డి అన్నారు. శనివారం చెన్నముక్కపల్లె గ్రామంలోని రూ. 1.15 కోట్ల నిధులతో నిర్మించిన యాణాది కాలనీ నుండి సాయిబాబా నగర్ వరకు సిసి రోడ్డు రూ. 50 లక్షలతో యానాధి కాలనీలో నిర్మించిన సిసి రోడ్డును, దూళ్లవారిపల్లెలో రూ. 26 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను, చెన్నముక్కపల్లె గ్రామంలో రూ. 29 లక్షలతో సిసి రోడ్లను, రాజుల కాలనీలో రూ. 7.25 లక్షల వ్యయంతో వాటర్ ప్లాంట్ చెన్నముక్కపల్లెలో రూ. 8 లక్షల వ్యయంతో వాటర్ ప్లాంట్‌లను రూ. 35 లక్షల నిధులతో సాయిబాబా నగర్ నుంచి మంగలవీధి, కొయ్యల మిషన్ వరకు సిసి రోడ్డు అండ్ డ్రైన్ రూ. 57 లక్షలతో నిర్మించిన శ్యామలవారిపల్లె కట్టెల మిషన్ నుంచి గవర్నర్ వీధి వరకు నిర్మించిన సిసి రోడ్డు డ్రైన్‌లను శ్రీకాంత్‌రెడ్డి ప్రారంభించారు. మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాష,



జడ్పిటిసి వెంకటేశ్వరరెడ్డి, ఎపిఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి, స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, మండల బిసి నాయుడు పల్లపు రమేష్, సర్పంచ్ మమత, ఎంపిటిసిలు ప్రభాకర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను నెరవేర్చిన సిఎం జగన్

### – చెక్కముక్కపల్లె గ్రామ ప్రజలకు ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

**రాయచోటి, మార్చి 9, ప్రభాత వార్త :**

పేదల సొంతింటి కలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం రాయచోటి మండలం చెన్నముక్కపల్లె గ్రామంలో జరిగిన ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీలో మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాష, జడ్పిటిసి వెంకటేశ్వరరరెడ్డి, ఎపిఐఐసి డైరెక్టర్ శ్రీని వాసులురెడ్డి, స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, మండల బిసి నాయకుడు పల్లపు రమేష్, సర్పంచ్ మమత, ఎంపిటిసిలు ప్రభాకర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి నాయకుల తో కలిసి ఎమ్మెల్యే పాల్గొ న్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న కాలనీలో అన్ని మౌళిక వసతులు కల్పిస్తున్నామన్నారు. జగనన్న కాలనీలో ఇళ్ల పట్టాలు పొందిన లబ్దిదారులకు ఆ స్థలాలపై సర్వహక్కులను ప్రభుత్వం కల్పిస్తుస్తోందన్నారు. ఉచితంగా పంపిణీ చేసిన ఇంటి స్థలాలపై మహిళలకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ రిజిస్ట్రేషన్ కూడా చేసి హక్కు పత్రాలను అందించడం జరుగుతోం దన్నారు. నారాయణరెడ్డిగారిపల్లె జగనన్న కాలనీలో 6050 ఇళ్లు, చెన్న ముక్కపల్లెకకు 1000, శిబ్యాలకు 300, ఎగువ అబ్బవరం 300, వరిగకు 400 పక్కా గృహాలు మం జూరు అయ్యాయన్నారు. మహిళలను అన్ని రంగాలలో జగన్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తోం దన్నారు. అమ్మఒడి, డ్వాక్రా రుణాల మాఫీ, చేదోడు, చేయూత ఎన్నో పథకాలను మహిళలకు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. గతంలో రాయ చోటి పట్టణ అభివృద్ధి ఎలా ఉందో ఇప్పుడు ఎలా ఉందో ప్రజలందరూ ఆలోచిం చాలన్నారు. వంద పడకల ఆసుపత్రి, ఆర్‌టిసి బస్టాండు విస్తరణ, మున్సి పల్ సభా భవనం, డైట్ మున్సిపల్ పార్క్, నగరవనం, శిల్పారామం, స్టేడియం, జిల్లా కేంద్రం ఏర్పాటుతో కలెక్టర్, ఎస్పి కార్యాలంయం పలు అభివృద్ధి కార్య క్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు తోడుగా నిలిచా మని, ఇప్పుడు ఓట్లు అడిగే వాళ్లు కరోనా సమయంలో ఎక్కడికి పోయారని ఆయన ప్రశ్నించారు. అనంతరం చెన్న ముక్కపల్లెలో పండుగలా ఇళ్ల పట్టాల రిజి స్ట్రేషన్ పత్రాల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసి జగన్ ప్రభు త్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి మదనపల్లె పరిశీలకులు హబీబుల్లా ఖాన్, మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ కొలిమి హరూన్‌బాష, అన్నా సలీం, తిరుపాల్ నాయుడు, మాజీ కో ఆప్షన్ జాఫర్ అలిఖాన్, రఘునాథరెడ్డి, సుబ్రమణ్యం, హరినాథరెడ్డి, వార్డు సభ్యుడు జిలాన్, సహన్ షా, కాలేష, సురేష్, శంకరయ్య, అప్పా తదితరులు పాల్గొన్నారు.

# అత్తిరాలలో త్రేతేశ్వరసామి కళ్యాణం

### ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

**రాజంపేటఅర్బన్ మార్చి 9, ప్రభాతవార్త**

జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన అత్తిరాల త్రేతేశ్వరస్వామి ఆల యంలో శనివారం ఆదిదంపతుల కళ్యాణం అంగరంగ వైభోవంగా జరిగింది. శివరాత్రి రెండవ రోజు శివపార్వతుల కళ్యాణం నిర్వహిం చారు. త్రేతేశ్వరునితో కామాక్షి దేవి పరిణయ ఘట్టాన్ని అర్చకులు సుందరగా వర్ణించి భక్తులను అలరించారు. కళ్యాణోత్సవానికి మేడా మల్లికార్జునరెడ్డి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు అంద జేశారు. స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ వెలగ చర్ల సుబ్బారెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ వెలగచర్ల గంగిరెడ్డి, స్థానిక సర్పంచ్ కమలాకర్, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



### అవినాష్‌రెడ్డి బెయిల్ రద్దుకు

# న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తా

- ఓటమి భయంతోనే మా కుటుంబంపై దాడులు
- నా తండ్రికి రక్షణ కల్పించాలి
- వివేకా హత్యకేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి

**పులివెందుల, మార్చి 9, ప్రభాతవార్త**



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఓటమి భయంతోనే మా తండ్రిపై దాడి చేయించాడని, మా జోలికొస్తే నేను మీ దారిలోనే వస్తానని, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి బెయిల్ రద్దు కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి అన్నారు. పులివెందులలో శనివారం తన నివాసంలో ఆయన విలేకర్ల సమావేశం లో మాట్లాడారు. తన తండ్రి హాజీవలిపై శుక్రవారం రాత్రి నామాలగుండు వద్ద ముగ్గురు వైఎస్ఆర్‌సీపీ నాయకులు వచ్చి దాడి చేశారని, ఆ దాడిలో తన తండ్రికి గాయాలైనట్లు తెలిపారు. నీ కొడుకు దస్తగిరి వైఎస్ జగన్‌పై పోటీ చేసేటంత వాడా? నీ కొడుకును, నిన్ను ఇద్దరినీ చంపేస్తామని కత్తితో దాడిచేసి గాయ పరిచారన్నారు. ఈ విషయమై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలి పారు. పులివెందులలో పోటీ చేసేందుకు సామాన్యుడికి అర్హత లేదా అని ఆయన ప్రశ్నించారు. నన్ను, నా కుటుంబాన్ని పోటీ చేయకుండా అడ్డుకుంటు న్నారని ఆయన ఆరోపించారు. తాను నిలబడితే జగన్ ఓడిపోతాడనే భయంతోనే తమను భయబ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఈ విషయమై సీబీఐ వారికి తెలిపి కోర్టులో పిటిషన్ వేస్తామని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఎవరికీ భయ పడే పరిస్థితి లేదని, మీకు చేతనైతే నా జోలికి రండి అంతే కానీ నా కుటుంబం జోలికి వెళ్లవద్దని తెలిపారు. ఈ సారి వార్ వన్‌సైడ్ అవుతుందన్నారు. నా కుటుం బం జోలికి వస్తే ఎవరినీ వదిలే పరిస్థితి లేదని, ఎంతదూరమైనా వెళ్తామన్నారు. ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి బయట ఉండడంతోనే ఇవన్నీ జరుగు తున్నాయన్నారు. ఆయన బెయిల్ రద్దు కావాలని లేకుంటే ఈ విధంగా మమ్మల్ని భయపెడుతూనే ఉంటారన్నారు. నన్ను జైలులో కూడా కొనాలని ప్రయత్నం చేశారని, దీనిపైనే కోర్టులోనే పోరాటం చేస్తానన్నారు. తనను అక్రమంగా అరెస్టు చేసేందుకు పన్నాగాలు పడుతున్నారని, గతంలో పులివెందులలో కిడ్నాప్ కేసులో తనపై కేసు పెట్టిన ఆ వ్యక్తి తనతోనే చెప్పడం జరిగిందన్నారు. మా వార్డు కౌన్సిలరు చెప్పడం వల్ల కేసు పెట్టడం జరిగిందని వాస్తవాలు చెప్పారన్నారు.

# వంద శాతం ముస్లిం సమాజం వైసిపి వైపే

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, మార్చి 09, ప్రభాతవార్త**

రాష్ట్రంలో నూటికి నూరు శాతం ముస్లిం సమాజం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపే ఉందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని 22వ వార్డులో శనివారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి రానున్న సార్వత్రిక ఎన్ని కలలో వైసీపిని తిరిగి గెలిపించాలని కోరారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ 22వ వార్డులోని ప్రజలు అధికంగా ముస్లిం సోదరులే ఉన్నారని, వారిలో 90శాతం మందికి జగనన్నా పథకాలు అందాయని, వార్డులో జరిగిన అభివృద్ధి, స్థానిక నాయకత్వం అందుబాటులో ఉన్న తీరు, పొందిన లబ్ది, జరిగిన సంక్షేమాన్ని చూసి ప్రతి ఒక్కరు తిరిగి జగన్‌కు గెలిపిం చేందుకు సిద్ధంగా ఉన్నారని వివరించారు. 40కోట్ల రూపాయలు సంక్షేమం, 3కోట్ల రూపాయల మేర అభివృద్ధి జరిగిందని తెలిపారు. ప్రొద్దుటూం లో 40సంవత్సరంలో లేని అభివృద్ధిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేశామని తెలిపారు. ఎంతమంది కలిసి వచ్చినా గెలుపు వైసిపిదే: కేవలం అధికార కాంక్ష కోసమే టిడిపి, బీజేపి, జనసేన పొత్తు పెట్టుకున్నాయని విమర్శించారు. ప్రజా మద్దతు ఉన్న జగన్‌కు ఎంతమంది కలిసి వచ్చినా ఓడించలేరని స్పష్టం చేశారు.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వార్డు ఇంచార్జ్ హిదాయత్, పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు, పద్మశాలీయ కార్పొరేషన్ ఛైర్మెన్ జింకా విజయలక్ష్మి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండరు ధర తగ్గింపు బీజేపీ ఎన్నికల స్టంటు

### - డాక్టర్ ఎన్.తులసిరెడ్డి



**వేంపల్లె, మార్చి 9, ప్రభాతవార్త**

వంటగ్యాస్ సిలిండరు ధర రూ.100లు శనివారం నుండి తగ్గించడం బీజేపీ ఎన్నికల స్టంటు అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లా డారు. ఎన్నికలకు ముందు వంటగ్యాస్ ధర బెత్తెడు తగ్గించడం, ఎన్నికల తరు వాత బారెడు పెంచడం మోదీ ప్రభుత్వానికి అలవాటుగా మారిందన్నారు. ఇది మోదీ కనికట్టు అని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. 2014లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధర బ్యారెల్‌కు 140 డాలర్లు ఉండేదన్నారు. లీటరు డీజిల్ రూ.50, పెట్రోలు రూ.70, వంటగ్యాస్ రూ.410కు సరఫరా చేసేవారన్నారు. ప్రస్తుతం ముడి చము రు ధర బ్యారెట్‌కు రూ.80 డాలర్లుగా ఉందన్నారు. అయినా లీటరు డీజిల్ రూ.100, పెట్రోలు రూ.110, వంటగ్యాస్ రూ.900 ఉండడం గమనార్హం అన్నా రు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వంటగ్యాస్ సిలిండరు రూ.500కే సరఫరా చేస్తుందని తులసిరెడ్డి అన్నారు. రాష్ట్రానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీరని అన్యాయం, ద్రోహం చేసిందని, రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేకహోదా ఇవ్వలేదన్నారు. అటువంటి బీజేపీతో టీడీపీ, జనసేన పార్టీలు ప్రత్యక్షంగా పొత్తు పెట్టుకోవడం, వైకాపా బీజేపీ ప్రాపకం కోసం పాకులాడటం సిగ్గుచేటన్నారు. వచ్చే ఎన్నికల్లో దుష్ట చతుష్టయ పార్టీలైన బీజేపీ, వైకాపా, టీడీపీ, జనసేనలను ఓడించి కాంగ్రెస్‌ను గెలిపించాలని తులసిరెడ్డి కోరారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ధ్రువకుమార్‌రెడ్డి, రామక్రిష్ణ, నరసింహారెడ్డి, సుబ్బరాయుడు, బద్రి, శివ, ఉత్తన్న, అమర్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేద్దాం

### ఎమ్మెల్యే కొరముట్ల



**చిట్వేలి, మార్చి 9, ప్రభాతవార్త**

మనపైకి వస్తున్న ప్రత్యర్థులను సమిష్టిగా ఎదుర్కొని మళ్లీ మన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందామని రైల్వేకోడూరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీని వాసులు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక చౌడవరం, రఘురామిరెడ్డి ఎస్టేట్ లో మండల వ్యాప్తంగా బూత్ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్ని కల సందర్భంగా బూత్ కన్వీనర్లు, గృహ సారథులు అందరూ కలిసి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి అంది స్తున్న సంక్షేమం అభివృద్ధి గురించి వివరించాలన్నారు. వివరించా లన్నారు. గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసిన సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, విద్య, వైద్యంలో మన ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్క రణలు గురించి ప్రజలకు అర్థమయ్యేలా వివరిం చాలని కోరారు. మళ్లీ జగనన్న ముఖ్య మంత్రిని చేసుకోవడానికి రాబోయే 40 రోజు లు కష్టపడాలని ఎమ్మెల్యే కొరముట్ల విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ సుకుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి, ఎల్వీ మోహన్‌రెడ్డి, స్టేట్ కార్పొ రేషన్ డైరెక్టర్ మలిశెట్టి వెంకటరమణ, లింగం లక్ష్మీకర్, ఎంపీపీ చంద్ర, జేసీఎస్ మండల కన్వీనర్ చెంగల రాయుడు, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వక కలయిక..

కడప వైద్యవిభాగం, మార్చి 9, ప్రభాతవార్త



కడప నగరంలోని మానసా ఇన్‌లో శనివారం మాజీ శాసన మండలి ఛైర్మన్ తెదేపా పొలిట్ బ్యూరో మెంబర్ జనాబ్ ఎం.అహ మ్మద్ షరీఫ్‌ను తెదేపా నగర అధ్యక్షులు సానపురెడ్డి శివ కొండా రెడ్డి, తెదేపా నగర ప్రధాన కార్య దర్శి జలతోటి జయకుమార్, స్వర్ణసుబ్బరాయుడు(సుదధీర్), షంషీర్‌లు ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

## చలివేంద్రం ప్రారంభించిన పుత్తా చైతన్యరెడ్డి

కమలాపురం, మార్చి 9, ప్రభాతవార్త



కమలాపురం పట్టణంలో మైనార్టీ టీడీపీ నాయకుడు కరీ ముల్లా(రెడ్డి కరీం) ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని యువ నాయకులు పుత్తా చైతన్యరెడ్డి, పుత్తా సాయి నరసింహారెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా చైతన్యరెడ్డి మాట్లా డుతూ వేసవి కాలంలో పాదాచారులు, వాహనదారులు, ప్రజల దాహార్తిని తీర్చేం దుకు చలివేంద్రం ఏర్పాటు చేసిన రెడ్డి కరీంను అభినందించారు. ఈ కార్యక్రమం లో మండల టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూనివర్సిటి ప్రథమ స్థానంలో మైదుకూరు విద్యార్థులు

మైదుకూరు మార్చి 9,ప్రభాతవార్త :




యోగివేమన విశ్వవాద్యాలయం వారు విడుదల చేసిన డిగ్రీ మొదటి సంవత్సరం మొదటి సెమి స్టర్ ఫలితాలలో మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు యూనివర్సిటి స్తాయిలో పదికి పది పాయింట్లు సాధించి యూనివర్సిటిలో ప్రథమ ర్యాంకు సాధించి చరిత్ర సృష్టించారని కళాశాల ప్రన్సిపాల్ పి.నారాయణరెడ్డి తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలకు చెందిన బీఎస్సి బాటనీ హానర్స్ మొదటి సెమిష్టర్‌కు చెం దిన కె.సుజిత పదికి పది గ్రేడ్ సాధించి యూనివర్సిటీలో ప్రథమ ర్యాంకు సాధించడం గర్వకారణమని పి.బేబి 9పాయింట్లు, బి.నాగశృతి 8.5 పాయింట్లతోను,బి.కాంకు చెందిన విద్యార్థులు టీవి మహేశ్వరి,ఎస్వీ వీరభద్ర 8.5 పాయింట్లతో మంచి ప్రతిభ కనపరిచారని తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సుభాన్ సాహెబ్,అధ్యాపకులు డాక్టర్ పివి.క్రిష్టారెడ్డి, నరసింహారావు, అయ్య వారురెడ్డి, రాధారామ్, నవనీశ్వర్ రెడ్డి, చెన్నరాయుడు, అనూరాధ పాల్గొన్నారు.

## జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి చేద్దాం

పులివెందుల రూరల్, మార్చి 9, ప్రభాతవార్త



పేద ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తున్న సీఎం వైఎస్ జగను మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్య మంత్రిని చేసేందుకు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలని జేసీఎస్ కన్వీనరు చంద్రమౌళి అన్నారు. శనివారం మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం.. కార్యక్రమంలో వైకాపా నాయకులు పేర్కొన్నారు. ఇందులో భాగంగా పట్టణ పరిధిలోని ఎస్‌బీఐ కాలనీ, పెద్దకొండయ్య కాలనీ సచివాలయాలకు సం బంధించి బూత్ కమిటిల సమావేశం జరిగింది. జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలను ఇంటింటికి వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ వరప్రసాద్, సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పట్ర కార్పొరేషన్ ఏర్పాటే లక్ష్యం

పులివెందుల, మార్చి 9, ప్రభాతవార్త




పట్ర కులస్థులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడమే లక్ష్యమని పట్ర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హనుమంత రా యుడు, సంఘం గౌరవ అధ్య క్షుడు చల్లా వెంకటనారాయణలు అన్నారు. ఏపీ పట్ర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం పులివెందులలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 25లక్షల జనాభా కలిగి ఉన్న పట్ర కుల స్థులు వివిధ వృత్తుల్లో జీవిస్తున్నారన్నారు. ఓసీ జాబితాలో ఉన్న పట్రకుల స్థులను దివంగత వైఎస్ఆర్ సీఎం అయిన తరువాత బీసీల్లోకి మార్చారన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయిన తరువాత బీసీలకు పెద్ద పీట వేయడంతో చాలామంది ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులుగా, డైరెక్టర్లుగా పదవులు పొందారన్నారు. చట్టసభల్లో కూడా పట్ర కులస్థులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సత్యసాయి జిల్లా అధ్యక్షులు రామాంజ నేయులు, గౌరవాధ్యక్షులు రామకృష్ణ, పాల్గొన్నారు.

## ఘనంగా శివపార్వతులకు రుద్రాభిషేక పూజలు

– శివపార్వతుల గ్రామోత్సవం

రామాపురం, మార్చి 9, ప్రభాతవార్త



మండలంలోని హసనాపురం సమీపంలో వెలసిన శివాలయంలో శనివారం రాత్రి 12 గంటల నుంచి 6 గంటల వరకు మహన్యాసం లింగోద్భవ కాలంలో ఏకాదశి రుద్రా భిషేకం, పూజలు బెంగళూరుకు చెందిన వేద పండితులు లక్ష్మీ కాంత్ ఆధ్వ ర్యంలో పప్పిరెడ్డి మహేశ్వర్‌రెడ్డి దంపతులు, ఆలయ ఛైర్మన్ సత్య మ్మ, వెంకటరెడ్డి దంపతులు ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం శివ పార్వతుల గ్రామోత్సవం ఆలయ ఛైర్మన్ సత్యమ్మ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆలయ చుట్టుపక్కల పల్లెల్లో శివపార్వతులను గ్రామ స్థులు దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులు నీటి సమస్య ఏర్పడ్డాయని ఆలయ ప్రజలు ఆయన దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే స్పందిస్తూ తన సొంత నిధులతో ఆలయంలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి తాగునీటి సమస్య లేకుండా చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరుగులమ్మ ఛైర్మన్ చిన్నరెడ్డన్న, మాజీ ఛైర్మన్ చలమారెడ్డి, కంకర యజ మానులు రాజారెడ్డి, నరసింహారెడ్డి, హరినాథ్‌రెడ్డి, ఆ గ్రామ సర్పంచు ఆంజ నేయులు, అజీం, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గంగమ్మ జాతరకు భారీగా తరలి వెళ్తున్న చెరుకు బండ్లు

రామాపురం, మార్చి 9, ప్రభాతవార్త



ఈనెల 11, 12 తేదీల్లో జరగనున్న లక్కిరెడ్డిపల్లె అనంతపురం గంగమ్మ జాతర సందర్భంగా చెరుకు బండ్లు భారీగా జాతరకు తరలివెళ్తున్నాయి. ఈ చెరుకు బండ్లు కడప జిల్లా మైదుకూరు, ఖాజీపేట, చెన్నూరు తదితర మండలాల నుంచి ట్రాక్టర్ల ద్వారా జాతరకు రెండు రోజులు ముందుగానే తతీసుకొస్తున్నారు. చెరుకులను మోపు రూ 200లకు గువ్వల చెరువు తదితర గ్రామాల్లో విక్రయిస్తున్నారు.

## శంకర్ యాదవ్ అభ్యర్థిత్వాన్ని పున: పరిశీలించాలి

తంబళ్లపల్లె, మార్చి 9, ప్రభాతవార్త



తంబళ్లపల్లె మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ అభ్యర్థిత్వాన్ని మరో మారు పున:పరిశీలించాలని తెదేపా ఆయన అనుచర వర్గం శనివారం మండల కేంద్రం లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఉదయం పెద్దమండెం మండల అధ్యక్షుడు బిల్డర్ వెంకటరమణ, క్లస్టర్ ఇన్‌ఛార్జి బేరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో క్రాస్‌రోడ్డులో చంద్రబాబునాయకత్వం వర్ధిల్లాలి, లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి, జి.శంకర్ యాదవ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదేళ్లుగా పార్టీ అధికారంలో లేకపోయి నప్పటికీ తెదేపా కార్యకర్తలకు అండగా నిలిచిన శంకర్ యాదవ్‌కు అసెంబ్లీ టికెట్ కాదని కొత్తగా వచ్చిన వారికి ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ఎన్టీఆర్ జయంతి, వర్ధంతి, చంద్రబాబు, లోకేష్‌ల పుట్టిన రోజులు జరగడంతో పాటు ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పలుమార్లు ఆందోళనా కార్యక్రమాలు చేసి కేసులు ఎదుర్కొన్నట్లు చెప్పారు. మాపై పెట్టిన అక్రమ కేసులను జి.శంకర్ యాదవ్ ఎదుర్కొని మాకు అండగా నిలిచి తెదేపాకు జీవం పోశాడని అలాంటి వ్యక్తికి టికెట్ కేటాయించకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా మరోసారి పున: పరిశీలించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యువత అధ్యక్షుడు గంగరాజు, మాజీ జడ్పీటీసీ రామచంద్ర, మాజీ ఎంపీటీసీ చలపతి నాయుడు, కృష్ణమూర్తి నాయుడు, వెంకట్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, జి.శంకర్ అభిమానులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

ముద్దనూరు, మార్చి 09, ప్రభాతవార్త

స్థానిక భారత్ పెట్రోల్ బంక్(వైష్ణవి ఫిల్లింగ్ స్టేషన్) ఆవరణంలో నేడు ఆదివారం ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు అనంత పురం కిమ్స్ వైద్యశాల, ప్రొద్దుటూరుకు చెందిన అభిలాష్ నేత్ర వైద్యశాలల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ శిబిరం నందు గుండె నొప్పి, ఛాతి నొప్పి, గుండె దడ, ఆయాసం, కళ్లు తిరగడం, గుండెలో మంట కలుగటం, ఛాతిలో బరువుగా ఉండటం, నిద్రలో ఆయాసం వచ్చి లేచి కూర్చోవడం, కాళ్లు వాపురావడం, చమటలు పట్టడం వంటి లక్షణాలు ఉన్నవారు ఈ వైద్య శిబిరంలో ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరిం చారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా మాస్క్ ధరించి రావాలని కోరారు. ఈ సదవకా శాన్ని మండల ప్రజలు సద్వినియోగ పరచుకోవాలని మానవతా స్వచ్ఛంద సంస్థ సభ్యులు పేర్కొన్నారు.

## 281మంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ

దువ్వూరు, మార్చి 09, ప్రభాతవార్త

గత ఖరీఫ్ సీజన్‌లో మిచాంగ్ తుఫాన్ వల్ల నష్టపోయిన 281మంది రైతు లకు 24లక్షల 49వేల రూపాయలు ఇన్‌పుట్ సబ్సిడి విడుదల అయినట్లు మండల వ్యవసాయ అధికారి అమర్‌నాధ్ రెడ్డి తెలిపారు. తుఫాన్ కారణంగా భారీ వర్షాలు రావడంతో ఖరీఫ్ సీజన్‌లో వరి, వేరుశనగా వంటి పంటలు కొద్ది మేర నష్టం జరిగాయి, అప్పటిలో రాష్ట్ర వ్యవసాయ శాఖ అదేశాల మేరకు పంట నష్టపోయిన రైతుల జాబితాను రూపొందించి జిల్లా అధికారులకు పంపా మన్నారు. ఇటీవల ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 1200కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరు చేయడంతో అందులో భాగంగా దువ్వూరు మండలానికి 281మంది రైతులకు 24లక్షల రూపాయలు మంజూరు అయిందన్నారు. ఎక్కువగా దాసరి పల్లె, నీలాపురం గ్రామాల్లో వరిపంట దెబ్బతిన్న రైతులకు ఈ సబ్సిడి మంజూ రైనట్లు తెలిపారు. రైతులకు ఖాతాల్లో ఈ నిధులు జమ అవుతాయని తెలిపారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా : పుట్టా

ఖాజీపేట, మార్చి 09, ప్రభాతవార్త



ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి అందరికి పరిచయం చేస్తా అని మైదు కూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. ఖాజీపేట పంచాయతీ పరిధిలోని ఈబీసీ కాలనీ, ముస్లిం కాలనీ, ఇందిరా కాలనీ, సిద్ధాంతపురం గ్రామాలలో శనివారం పుట్టా సుధాకర్ యాదవ్ బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నేను రెండు సార్లు ఓడిపోయానని ఈసారి నాకు ఒక అవ కాశం ఇవ్వండని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ఆయన గడప గడపకు తిరుగుతూ తెలుగుదేశం విడుదల చేసిన సూపర్‌సిక్స్ గ్యారం టీలను కరపత్రాల ద్వారా ఇంటింటికి వెల్లి పథకాల గురించి బీసీ డిక్లరేషన్ గురించి వివరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మిరెడ్డి, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, ఐటిడిపి మండల కన్వీనర్ పాపన మల్లికార్జున రెడ్డి, క్లస్టర్ ఇం చార్జ్ వీరయ్య, ఖలీల్, సిద్ధారం ఖదీరుల్లా, దాసరి శ్రీనివాసులు, గోవిందు సుబ్బయ్య, బండి వెంకటేష్, హబీబ్, మామిళ్ల కృష్ణారెడ్డి, రావులపల్లె ఉప సర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి, గంగవరం కిషోర్ రెడ్డి, టి.రమేష్‌నాయుడుతో పాటు టీడీపీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేదవ్యాస విధ్యార్థులు..విద్యా కుసుమాలు

డిగ్రీ సెమిష్టర్ ఫలితాల్లో ఆరుగురికి 10కి10

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 09, ప్రభాతవార్త



పట్టణంలోని నెహ్రూ రోడ్డులోని వేదవ్యాస డిగ్రీ కళాశాల విద్యార్థులు పరీక్షా ఫలితాల్లో మరోసారి సత్తా చాటారు. డిగ్రీ సెమిష్టర్ ఫలితాల్లో 6మంది విద్యా ర్థులు 10కి 10 జీపీఏ సాధించి శభాష్ అనిపించారు. మొదటి సెమి ష్టర్ బీఎస్సీ(కంప్యూటర్ సైన్స్) విభాగంలో బి.ప్రణీత, జి.గౌస్‌బీ, కె.ఆదిత్య వర్ధర్, ఎస్.సాజిద్ హుస్సేన్, వి.మన్విత రెడ్డి, కెఎస్ సాజిదా రెహమానిలు 10కి 10 జీపీఏ సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ నాగేశ్వర రెడ్డి తెలిపారు. అలాగే బీకాం విభాగంలో సోనియా 9.5, మూడో సెమిష్టర్ ఎంపీసీఎస్ విభాగం లో ఎ.నాగసుస్మిత 9.51, ఎం.మీనా 9.32, ఎస్.చాంద్‌బీ 9.12, ఎంఎస్ సీఎస్ విభాగంలో కె.అనూష 8.90. జి.జ్యోతి స్వరూప్ 8.84, బీకాం విభాగంలో ఎస్.అతిఫా బాను 8.83, కె.వినీత 8.64, ఐదో సెమిష్టర్ ఎంపీ సీఎస్ విభాగంలో కె.మౌనికా 9.11, పి.లలిత 9.04, ఎంఎస్‌సీఎస్ విభాగంలో బి.చంద్రిక 9.14, బి.శ్రీ దీక్షిత 8.74, బీకాం విభాగంలో సీ.శ్రీదేవి 8.62, సి.ధరణి 8.50 జీపీఓ సాధించారని అన్నారు. ఈ సంధర్భంగా విద్యార్థులను కరస్పాండెంట్ నాగేశ్వర రెడ్డి, కళాశాల అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రామలక్ష్మిరెడ్డి, నాగరాజు, అధ్యాపకులు అభినందించారు. ఒక వైపు ఉద్యోగాలు, మరోవైపు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా వేదవ్యాస డిగ్రీ కళా శాల యాజమాన్యం ముందుకెళ్తుండటంతో విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం

కడప కార్పొరేషన్, మార్చి 9, ప్రభాతవార్త



గత 75ఏళ్లుగా హిందువులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని హిందు వులకు అన్ని విధాలుగా మేలు చేసేం దుకే రాజకీయాలకు వచ్చానని జై హిందుస్తాన్ జాతీయ అధ్యక్షులు టి.ఓం కార్ పేర్కొన్నారు. శనివారం కడప పర్యటనకు ఓంకార్ విచ్చేశారు. కడప నూతన పార్టీ కార్యాలయం సమావేశం నిర్వహించారు. కడప ఎమ్మెల్యే అభ్యర్థిగా ఓబ్లి రమేష్, కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్.నరేష్ కుమార్‌రెడిను ప్రకటించారు. అనంతరం మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మా పార్టీ పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. కార్య క్రమం లో రాష్ట్ర అధ్యక్షుడు వి.గోవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్. నరేష్ కుమార్‌రెడ్డి, కడప జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రసవత్తరంగ బండలాగుడు పోటీలు

బండలాగుడు పోటీలలో గార్లదిన్నె ఎద్దులకు ప్రథమ బహుమతి




చాపాడు, మార్చి 09, ప్రభాతవార్త

శివరాత్రి ఉత్సవాలలో భాగంగా అల్లాడుపల్లె శ్రీ వీరభద్ర స్వామి దేవస్థా నం ఆవరణం నందు శనివారం సీనియర్ కేటగిరి విభాగానికి చెందిన ఎద్దులకు బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 11జతల ఎద్దులు పాల్గొ నగా అనంతపురం జిల్లా గార్లదిన్నెకు చెందిన రమేష్ ఎద్దులు 1680 అడుగులు రాతి దూలాన్నిలాగి మొదటి బహుమతి సాధించాయి. వల్లూరు మండ లం బాలుగారి పల్లెకు చెందిన ఇందిరెడ్డి రమణారెడ్డి ఎద్దులు 1585 అడుగులు లాగి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి, ప్యాపిలి మండలం పీఆర్ పల్లెకు చెం దిన ఎం.నాగయ్య ఎద్దుల జత తృతీయ స్థానాన్ని గెలుపొందాయి. గెలు పొందిన ఎద్దులకు వరుసగా 1లక్ష 116, ద్వితీయ బహుమతి 70వేల 116, అదేవిధంగా తృతీయ బహుమతి దేవస్థాన పాలకమండలి ఛైర్మెన్ జీ.వై వెంకట సుబ్బారెడ్డి (ఉదయ్), మండల అధ్యక్షుడు లక్షుమయ్య, అల్లాడుపల్లె సర్పంచ్ గోసుల కిశోర్ కుమార్ రెడ్డి చేతులమీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ కొండారెడ్డి పర్యవేక్షణలో పోలీ సులు బందోబస్తు నిర్వహించారు.

## జగనన్నా ఇంటి రిజిస్ట్రేషన్ పట్టాలు పంపిణీ

దువ్వూరు, మార్చి 09, ప్రభాతవార్త



మండల పరిధిలోని గుడి పాడు గ్రామంలో శుక్రవారం జగ నన్నా కాలనీకి సంబంధించిన ఇంటిపట్టాల రిజిస్ట్రేషన్ పత్రాలను ఎంపీటీసీ సభ్యులు శ్రీని వాసుల రెడ్డి, సర్పంచ్ మహబుబ్ బాషాలు పంపిణి చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గుడిపాడులో సుమారు 50మందికి గతంలో ఇంటి పట్టాలు ఇచ్చారని వారందరూ ఇళ్లు కూడ నిర్మించుకున్నారని వారికి పూర్తి హక్కులు కల్పి స్తూ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ పత్రాలు అందించడం సంతోషదాయకం అన్నారు. గుడిపాడు గ్రామంలో ఒక్కొక్క లబ్దిదారునికి ఇంటి స్థలం, దీని ద్వారా 5లక్షల రూపాయల మేర లబ్ది చేకూరిందని అన్నారు. ఇదంత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతోనే జరిగిందని ఆయనను తిరిగి ముఖ్యమంత్రి అయ్యేం దుకు లబ్దిదారులు సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో సచివాల యం సిబ్బంది, వైకాపా నాయకుడు గోపిరెడ్డి గురివిరెడ్డి పాల్గొన్నారు.

## వైభవంగా గంగమ్మ పాలేటమ్మ తిరుణాల

ముద్దనూరు, మార్చి 09, ప్రభాతవార్త



ముద్దనూరు మండల పరిధి లోని బొందలకుంట గ్రామంలో అంగరంగ వైభవంగా గంగమ్మ పాలే టమ్మ తిరుణాల శనివారం నిర్వ హించారు. ప్రతి ఏటా శివ రాత్రి పర్వదినం మొదటి రోజు గంగమ్మ పాలేటమ్మ తిరుణాల నిర్వహించడం ఆనవాయితీగా జరుగుతుంది. అమ్మవారికి ప్రత్యేకలంకరణ, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ముక్కులు తీర్చుకున్నారు. మం డల వాసులు ఇతర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శిం చుకొని ప్రత్యేక పూజలు చేశారని ఆలయ పూజారి సుబ్బరాయుడు తెలిపారు.

## మల్లయ్యకొండలో వైభవంగా మహాశివుని ఊరేగింపు


తంబళ్లపల్లె, మార్చి 9, ప్రభాతవార్త



తంబళ్లపల్లెకు సమీపంలోని మల్లయ్య కొండలో మహాశివరాత్రి సందర్భంగా శుక్ర వారం రాత్రి మహా శివుని కల్యాణోత్సవంతో పాటు ఊరేగింపు కార్యక్రమం వైభవంగా నిర్వ హించారు. తెల్లవారుజామున కల్యాణ కట్టలో వేలాది మంది భక్తులు శివనామ స్మరణ మధ్య ప్రధాన అర్చకులు స్వామి వారి కల్యా ణోత్సవం కన్నుల పండువగా జరిగింది. స్వామివారి ఊరేగింపులో మల్ల య్య దారుల నృత్య ప్రదర్శన, ప్రత్యేక మంగళ వాయిద్యాలు, భక్తుల శివనామ స్మర ణతో ఊరేగింపు జరిగింది. సంతాన ప్రాప్తి కోసం మహిళలు స్వామి వారి ముం దు సాష్టాంగ ప్రమాణం చేసి మొక్కులు చెల్లించుకున్నారు. వేలాది మంది తల నీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కొండపై ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ములకలచెరువు సీఐ మధు, ఎస్సై శివకుమార్ నేతృ త్వంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## నయనాందకరం శ్రీవీరభద్రుని కల్యాణం

చిట్వేలి, మార్చి 9, ప్రభాతవార్త



చిట్వేలి గ్రామ పరిధిలోని పాత చిట్వేలిలో వెలసిన శ్రీభద్రకాళి సమేత శ్రీవీరభద్ర స్వామి ఆలయం లో మహాశివరాత్రి ఉత్సవంలో భాగంగా శనివారం ఉదయం అభి షేకం తదుపరి స్వామి అమ్మవారి కల్యాణం ఆలయ కమిటీ పెద్దలు నయనాందకరంగా నిర్వహించారు. వేద పండితులు మంత్రోచ్చారణ నిర్వహించి కల్యాణ ఘట్టాలను భక్తులకు తెలియపరిచారు. ప్రొద్దుటూరు వాస్తవ్యులు జింకా సంజీవ్ కుమార్ సోదరులు, పోలింకి సురేష్, టీచర్ ఎం.వెంకటలక్ష్మిలు అన్న దానం, కల్యాణాన్ని నిర్వహించారు. అన్నమాచార్య తాళ్లపాక గ్రామస్థులు రేనాటి వెంకట సుబ్బరాజు(పోలీసు) శ్రీమతి శ్రీవాణి గానం చేసిన అన్నమయ్య కీర్తనలను భక్తులు విని పరవసులయ్యారు. తమ శక్తి కొలది కల్యాణ చదివింపులను భక్తులు సమర్పించారు. వేలాది మంది భక్తులు కల్యాణాన్ని తిలకించి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. పూర్వపు ఉమ్మడి ఏపీ మాజజీ ఎంపీ భీమ్ సేన్, మండల తహ సీల్దారు జ్ఞానేశ్వరి తదితర ప్రముఖులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆల య కమిటీ పెద్దలు, అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు భక్తులు, మహి ళలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీలో ప్రవీణ్ రెడ్డి

ప్రొద్దుటూరు, మార్చి 09, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని ఐదవ వార్డు సరస్వతి విద్యామందిర్ ప్రాంతంలో నిర్వహించిన బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం లో టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రకటించిన ఆరు పథకాల అమలు గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బాలాజి, మాజీ కౌన్సిలర్ తాటి శ్రీనివాసులు యాదవ్, గోపినాథ్, తమ్మిశెట్టి సురేంద్ర, బండి ఆనంద్, గుర్రం దావీదు, షేక్ కమాల్‌బాష, ప్రొద్దుటూరు మండలం కన్వీనర్ బోడెల బాబుల్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డ్ ఛైర్మెన్ బండి విజయభాస్కర్ రెడ్డి, రాజుపాళెం మండల కన్వీనర్ ధనిరెడ్డి విశ్వనాథరెడ్డి, ద్వారకానగర్ కిట్టు, శ్రీనివాసుల రెడ్డి, గంగా సుధాకర్‌యాదవ్, కొర్రపాడు సర్పంచ్ ధనిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, 41వ వార్డు శూలం శివప్రసాద్, 37 పొట్టిపాటి గంగాధర్, 36వార్డు కృష్ణారెడ్డి, 39వార్డ్ పాణ్యం సుబ్బరాయుడు, 35వార్డు అంపావతిన నాగసుబ్బరాయుడు, ముదిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, 33వార్డు ఉస్మాన్, పూల వెంకటేష్, 39వ వార్డు చారీ, 6వార్డు కమాల్ బాష టిడిపి నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## విజన్ ఉన్న నాయకుడితోనే రాష్ట్రం అభివృద్ధి

మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 09, ప్రభాతవార్త



బాబుష్యూరిటి భవిష్యత్తు కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా 78వ రోజు ప్రొద్దు టూరు మండల పరిధిలోని పెద్దశెట్టిపల్లె పంచాయతీలోని కొత్తపేట గ్రామం నందు తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మేనిఫెస్టోను మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, నాయకులు నంద్యాల కొండారెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, తేదేపా పార్లమెంట్ సెక్రటరీ సిద్ధారెడ్డిలు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కుపాదం




ఓబులవారిపల్లె, మార్చి 9, ప్రభాతవార్త

రైల్వేకోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండలంలో అసాంఘిక కార్యక్రమాలపై ఓబులవారిపల్లె పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఎస్సై చిన్న పెద్దయ్య నేతృత్వంలో అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపుతూ శాంతిభద్రతలను గాడిలో పెట్టారు. కోడిపందెం, పేకాట తదితర అసాంఘిక కార్యక్రమాల స్థావరాలపై మెరుపుదాడులు చేపట్టి కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. విధులు చేపట్టిన 3 వారాల లోపే తక్కువ ధరకు మెరుగైన బంగారం ఇస్తామంటూ కొందరు మోసగాల్లు ఓబులవారిపల్లె మండలంలో బంగారం పేరుతో రూ.18లక్షలు మోసగించి తీసుకెళ్లారు. వారిని వారంలోపే అదుపులోకి తీసుకొని నగదు రికవరీ చేసి డీఎస్పీ ఆధ్వర్యంలో విలేకరుల సమా వేశంలో బాధితులకు అందజేశారు. ఆయన మార్క్ పని తీరును చూపించారు. అదే విధంగా అసాంఘిక కార్యక్రమాలపై గ్రామాల్లో పర్యటించి ప్రత్యేక టీం ద్వారా ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు జరగకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పట్ల స్పందించి సమస్యలపై వచ్చిన బాధితులకు భరోసా ఇస్తూ వెంటనే సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తూ పోలీసు సిబ్బంది పనితీరు మెరుగుపరిచారు. ఎక్కడా ఎటువంటి సమస్య లేకుండా గ్రామాల్లో నాకాబంధీ ఏర్పాటు చేసి నాటుసారా, ఎర్రచందనం, జూదం వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటటామని ఆదేశించారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎక్కడా సమ స్యలు లేకుండా గ్రామాల్లో కౌన్సెలింగ్ ఇస్తూ శాంతిభద్రతలు కాపాడు తున్నారని ప్రజలు హర్షిస్తూ అభినందిస్తున్నారు. పోలీసుల పనితీరు మెరుగు పడిందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## మానవత్వంతో ముందుకు వచ్చిన రక్తదాత

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 09, ప్రభాతవార్త

సాయిశ్రీ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న పుల్లమ్మ(85) అనే వృద్ధురాలికి చేయి విరగడం వలన ఆపరేషన్ కొరకు బి-పాజిటివ్ రక్తం అత్యవ సరం కాగా వారు మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఫౌండర్ మోరె లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ సభ్యుడు అయిన అల్తాఫ్ చేత సురక్ష బ్లడ్ బ్యాంకు నందు బి-పాజిటివ్ రక్తదానం చేయించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ఫౌండర్ మోరె లక్ష్మణ్‌రావు మాట్లా డుతూ మానవత్వంతో ముందుకు వచ్చి రక్తదానం చేసి మానవత్వమును చాటు కున్నప్పుడే ఆ మనిషి జీవితానికి అర్థం పరమార్థం ఉంటుందన్నారు. ఈ కార్య క్రమంలో ఫౌండర్ మోరె లక్ష్మణ్ రావు, ట్రెజరర్ భార్గవ్ సాయి, ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ తదితరులు పాల్గొన్నారు. రక్త దాత అయినటువంటి అల్తాఫ్‌కి ప్రత్యేక ధణ్యవాదాలు తెలిపారు.

## 60 కుటుంబాలు టీడీపీలో చేరిక

కడప వైద్యవిభాగం, మార్చి 9, ప్రభాతవార్త:

నగరంలోని 42వ డివిజన్ రవీంద్రనగర్‌లో శనివారం 60 కుటుంబాలు తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీని వాసరెడ్డి కడప ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్.మాధవిరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సంద ర్భంగా వారు పార్టీ కండువాలు వేసి వారిని ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు ఖాయమని పార్టీని నమ్ముకున్న వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేత హరిప్రసాద్, శ్రీకాంత్‌రెడ్డి, నరేష్, వహీద్, సురేష్, భాస్కర్, జాకీర్, సుబ్బారెడ్డి, కుసుమకుమారి పాల్గొన్నారు.

## రాజంపేటలో గడపగడపకు వైపిసి

రాజంపేటఅర్బన్ మార్చి 9, ప్రభాతవార్త



రాజంపేట పట్టణం సాతు పల్లెలో శనివారం వైపిసి నేతలు గడపగడపకు వైపిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. సాతుపల్లెతో పాటు సంబంధిత వార్డులో నియోజకవర్గ వైపిసి ఇన్‌ఛార్జి ఆకేపాటి అనిల్ కుమార్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులు ఆజీ డిసిఎంఎస్ ఛైర్మన్ దండు గోపి, స్థానిక కౌన్సిలర్ సత్యాల మోనిక, సత్యాల రామకృష్ణతో పాటు ఎ.బి. శివారెడ్డి ఆధ్వర్యంలో ఇం టింటి ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు అందజేసి వచ్చే ఎన్నికల్లో ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

## సీఎంఆర్‌ఎఫ్ పథకం ఒక వరం

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, మార్చి 09, ప్రభాతవార్త

పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయనిధి పథకం ఒక వరం లాంటిది అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సీఎం సహాయనిధి ద్వారా 27మంది లబ్దిదారులకు 34లక్షల 36వేల రూపాయలు వ్యక్తులను ఆయన పంపిణి చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద మంజూరయ్యే ప్రతి రూపాయి పేదలకు సంజీవని లాంటిదని తెలిపారు. పేద మధ్య తరగతి ప్రజలకు ఒక వైపు ఆరోగ్య శ్రీ పేరుతో ప్రయోజనం, ఆరోగ్య శ్రీ వర్తించని జబ్బులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద సహాయం చేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ భీముని పల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్‌కంప్లైంట్ అథారిటి సభ్యులు కాకర్ల నాగేశారెడ్డి, కౌన్సిలర్‌లు పిట్టా బాలాజి, బలిమిడి జయలక్ష్మి లబ్దిదారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్‌కు గాయాలు

ముద్దనూరు, మార్చి 09, ప్రభాతవార్త



ముద్దనూరు-జమ్మలమడుగు ప్రధాన రహదారిలోని సిలువ సమీ పంలో ద్విచక్ర వాహణం అదుపు తప్పి బోల్తా పడిన ఘటన లో తాల్ల ప్రొద్దుటూరు పోలీస్‌స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ గంగాధర్ బాబు తీవ్రంగా గాయపడిన ఘటన శని వారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాలు మేరకు జమ్మలమడుగు నుంచి ముద్దనూరు వైపు ద్విచక్ర వాహణంపై వస్తుండగా కానిస్టేబుల్ ప్రమాద వశాత్తు అదుపుతప్పి బోల్తా పడ్డాడు. ఈ ఘటనలో అతని తలకు తీవ్ర గాయం కావడంతో అదుపుతప్పి స్పృహ కోల్పో యాడని 108 సిబ్బంది తెలిపారు. గాయపడిన కానిస్టేబుల్‌ను జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

### వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్

మదనపల్లె, మార్చి 9 ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు ఓ వరం అని వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. శనివారం వైకాపా కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి బాధితులకు చెక్కులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ పేదప్రజలకు వైద్యం ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీని ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఆరోగ్యశ్రీలో లేని వ్యాధులకు చికిత్సలు చేసుకున్న బాధితులకు కూడా అండగా వుండాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం చేయటం జరుగతోందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం పనిచేయని విధంగా ముఖ్యమంత్రి జగన్ పనిచేస్తున్నారన్నారు. ముఖ్యంగా ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్నారని కితాబు ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బాలగంగాధరరెడ్డి, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## 8 మంది పేకాటరాయుళ్లు అరెస్ట్

మదనపల్లెక్రైం, మార్చి 9 ప్రభాతవార్త :



8 మంది పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు నిమ్మనపల్లి ఎస్ఐ లోకేష్‌రెడ్డి తెలిపారు. ఎస్ఐ కథనం మేరు వివరాలిలా వున్నాయి. నిమ్మనపల్లి మండలం రెడ్డివారిపల్లి పంచాయితీ సోమ్మానుపల్లి కాలనీలో కొంత మంది పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం రావటం జరిగింది. దీంతో ఎస్ఐ లోకేష్‌రెడ్డి, సిబ్బందితోవెళ్లి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 8మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.14110లు నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఇంట్లోచోరీకి పాల్పడిన నిందితడు అరెస్ట్

### రూ.2.80లక్షల నగదు స్వాధీనం

మదనపల్లెక్రైం, మార్చి 9 ప్రభాతవార్త



రిటైర్డ్ ప్రొఫెసర్ ఇంట్లో డ్రైవర్‌గా పనిచేస్తు చోరీకి పాల్పడిన నిందితుడిని అరెస్ట్ చేసినట్లు మదనపల్లె డిఎస్పీ ప్రసాద్‌రెడ్డి తెలిపారు. అతని వద్ద నుంచి రూ.2.80లక్షల నగదును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. డిఎస్పీ కథనం మేరకు వివరాలిలా వున్నాయి. విశాంత్ర అధ్యాపకులు వెంకటరెడ్డి మదనపల్లె పట్టణశివారులోని పుంగనూరు వాండ్ల పల్లిలో నివాసం వున్నారు. అతని వద్ద గత కొంతకాలంగా చంద్రశేఖర్‌రెడ్డి అనే వ్యక్తి డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఎంతోకాలంగా నమ్మకంతో వుండే చంద్రశేఖర్‌రెడ్డికి ఇంటితాళం ఇచ్చి సొంతపనిమీద బయటకు వెళ్లటం జరిగింది. ఆ సమయంలో ఇంటితాళం తీసి ఇంట్లోబీరువాలో వున్న రూ.2.80లక్షల నగదును చోరీ చేశాడు. నగదు చోరీ విషయం తెలుసుకున్న ప్రొపెసర్ తాలుకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతని ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసిన తాలుకా సిఐ శేఖర్ క్లూస్‌టీమ్ ద్వారా దర్యాప్తు చేశారు. ఈ దర్యాప్తులో డ్రైవర్ చంద్రశేఖర్‌రెడ్డిగా గుర్తించిన పోలీసులు అతని అదుపులోకి తీసుకుని నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. నిందితుడిని పట్టుకోవటంతో ప్రతిభకనబరిచిన సిఐ శేఖర్, ఎస్ఐ రవిప్రకాష్, వెంకటేష్, ఎఎస్ఐ సుబ్రమణ్యం, ఐడిపార్టీ సిబ్బంది మహమ్మద్, సింహ, ప్రభాకర్ తదితరులును డిఎస్పీ అభినందించారు.

## వాల్మీకిబోయ శంఖారావం సభను జయప్రద్రం చేయండి

మదనపల్లె, మార్చి 9 ప్రభాతవార్త :



మదనపల్లెలో ఈనెల 24న నిర్వహించే వాల్మీకిబోయ శంఖారావం సభను జయప్రదం చేయాలని వాల్మీకి నాయకులు నల్లబోతుల సుదర్శన్‌బాబు, పొదల నరసింహులు కోరారు. శనివారం చిత్తూరు బస్టాండ్‌లో శంఖారావం సభకు సంభందించిన కరప్రతాలను అవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఛలోమదనపల్లె పేరిట సిఎస్ఐ జేసిఎం ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే శంఖారవంకు వాల్మీకిబోయలు కదిలిరావాలని కోరారు. కార్యక్రమంలో గోవిందు, మేకల విజయ్‌మోహన్, మక్కినేని వేణుగోపాల్, ముత్తరాసి హరికృష్ణ,, కృష్ణమూర్తి, లక్ష్మన్న, శేఖర్, శంకర, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## శివనామసర్మరణతో తవళం శివాలయం

మదనపల్లె, మార్చి 9 ప్రభాతవార్త :



నిమ్మనపల్లి మంలం తవళం పంచాయితీ అటవీ ప్రాంతంలోగల నేల మల్లేశ్వరస్వామి ఆలయలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్ర, శనివారాల్లో జరిగిన ఉత్సవాల్లో శివనామ సర్మరణతో మార్మోగింది. శుక్రవారం రాత్రి శివపార్వతుల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. శనివారం పగలు జాతర ఘనంగా జరిగింది. వేలాదిమంది భక్తులచే వందల సంఖ్యలో ట్రాక్టర్లతో వివిధరకాల వాయిధ్యాలతో జరగగా, ఉత్సవాల్లో మదనపల్లె వైకాపా నియోజకవర్గ అభ్యర్థి నిస్సార్‌అహ్మద్ పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ అర్చకులు, ఆయనకు తీర్థప్రసాదాలు అందజే శారు. కార్యక్రమం రెడ్డెప్పరెడ్డి, చంద్రారెడ్డి, సర్పంచ్ రెడ్డెప్పలు అన్నదానం చేశారు. మదనపల్లె రెండవ డిపో అధ్వర్యంలో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. ఎస్ఐ లోకేష్‌రెడ్డి అధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.లో ఆర్ఐ రమణారెడ్డి, వైకాపా కన్వీనర్ సదాశివరెడ్డి, సింగల్‌విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్ రెడ్డి, దేవాలయ చైర్మన్ గోపాల్, మాజీ ఎంపిపి రామకృష్ణ, ఈఓ మంజుల, ప్రధానఅర్చకులు శంకర్‌శాస్త్రీ, భక్తులు పాల్గొన్నారు.

## మల్లయ్యకొండలో శివరాత్రి వేడుకలు

మదనపల్లె, మార్చి 9 ప్రభాతవార్త :



వేంపల్లి మల్లయ్యకొండలో ఘనంగా శివరాత్రి వేడుకలను నిర్వహించారు. శనివారం ఉదయం భక్తులు పెద్దసంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి, ఎన్నారై మాధవరెడ్డి, బివైఎస్ రాష్ట్ర అధ్యక్షు లు పునిత్, రాజారెడ్డి, శివారెడ్డి, రాజులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసా దాల స్వీకరించారు. ప్రతిఏటా శివరాత్రి మరుసటి రోజున ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అలయ అర్చకులు చలపతిని సన్మానించారు.

## చౌటపల్లెలో వ్యక్తి దారుణ హత్య

పెండ్లిమర్రి, మార్చి 9, ప్రభాతవార్త

పెండ్లిమర్రి మండలంలోని చౌటపల్లె గ్రామానికి చెందిన పెద్ద వెంకటేష్(62) దారుణ హత్యకు గురయ్యాడు. పోలీసుల కథనం మేరకు వివరాలు.. పెద్దవెంకటేష్ పాత కక్షల కారణంగా అదే గ్రామానికి చెందిన వారితో గొడవ పడడంతో వారు హత్య చేసి చౌటపల్లె సమీపంలోని వంక వద్ద శవాన్ని కాల్చివేశారని మృతుని కుమారుడు వెంకటరమణ ఫిర్యాదు చేశాడన్నారు. వారి ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలానికి సీఐ నాగరాజు, ఎస్సై సునీల్‌కుమార్‌రెడ్డిలు వెళ్లి పరిశీలించారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి దర్యాస్తున్నామన్నారు.

## మైనార్టీల అభ్యున్నతి కాంగ్రెస్‌తోనే సాధ్యం

మదనపల్లె, మార్చి 9ప్రభాతవార్త :



మైనార్టీల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్‌పార్టీ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు సాహిల్ దాదాగాంధీ తెలిపారు. శనివారం మదన పల్లె పట్టణం పార్యడైజ్ ఫంక్షన్ హాల్‌లో మదనపల్లె నియోజక వర్గ నాయకులు రెడ్డి సాహెబ్ అధ్యక్షతన మైనార్టీ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న సాహిల్‌దాదాగాంధీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చరిత్ర ఎంతో ఘనమైం దన్నారు. భారతదేశ నిర్మాణంలో కాంగ్రెస్‌ప్రాత మరవలేనిదన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత దేశప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారన్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలంతో పాలన కొనసాగిస్తున్న బిజెపిని గద్దెదింపాల్సిన అవశ్యకత వుందన్నారు. రాబోవు ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌పార్టీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నజీర్‌అహ్మద్, డాక్టర్ ఎస్‌కె.భాషా, కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు అల్లాబకాస్, ఉపాధ్యక్షులు మీనాకుమారి, మన్సూర్‌అలీఖాన్, ఆరిపుల్లా తదితరులు పాల్గొన్నారు.

## శివపార్వతుల ఊరేగింపు, త్రిశూల స్నానఘట్టం

పీలేరు, మార్చి 09 ప్రభాతవార్త



స్థానిక బ్రాహ్మణ వీధిలో వెలసిన శ్రీకాశీ విశ్వేశ్వరస్వామి వారి త్రిశూల స్నానం కార్యక్రమం ఉత్సవ విగ్రహాల ఊరేగింపు వైభ వంగా శనివారం జరిగింది. విశేషంగా అలంకరించబడిన ఆశ్వరథముపై శివపార్వతుల ఉత్సవ విగ్రహములు స్వామివారి శివలింగం త్రిశూలం భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. భక్తులు శివనామ స్మరణలు చేస్తూ మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపు నిర్వహించారు. మదనపల్లె మార్గంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయం వద్ద స్వామివారికి వేద పండితులు గణపతిపూజ, స్నపన తిరుమంజనం, త్రిశూలమునకు పంచామతాభిషేకాలు నిర్వహించారు. తదుపరి త్రిశూల స్నాన కార్యక్రమంకన్నుల పండుగగా జరిగింది. ఈకార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. ఈకార్యక్రమంలో పాలుపంచుకున్న భక్తులందరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలీసువారు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఊరే గింపులో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మండలంలోని తలపుల గ్రామంలో శ్రీమద్దుండాల మల్లేశ్వరస్వామి ఆలయం వద్ద భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఎన్‌సీసీ వలంటీర్లు, పోలీసు సిబ్బంది జాగ్రత్తలు తీసుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## పీలేరుకు కేంద్రబలగాలు కవాతు..!

పీలేరు, మార్చి 09 ప్రభాతవార్తః



2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో భాగంగా పీలేరుకు కేంద్ర బలగాలు దిగాయి. కేంద్ర బలగాలతో కలిసి పీలేరు పోలీసులు పట్టణంలో కవాతు నిర్వహించారు. రాబోయే ఎన్నికలు ప్రశాంతంగా నిర్వ హించేందుకు తమ శాఖ సిద్దంగా ఉందని, శాంతి భద్రతలకు విఘాతం కలిగే ఎటువంటి చర్యలను పేక్షించ బోమన్నారు. పోలీసు చట్టం అమలులో ఉన్నందున ఎలాంటి సంఘటనలు జరిగినా ఈబలగాల పర్యవేక్షణలు అడ్డుకుంటాయని రాయచోటి డీఎస్పీ మహబూబ్‌బాషా తెలిపారు. ఈమేరకు శనివారం డీఎస్పీ ఆధ్వర్యంలో పీలేరు పట్టణ పురవీధులలో మదనపల్లె మార్గం నుంచి మొదలై నాలుగురోడ్లు తదితర ప్రాంతాలలో కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ మోహన్‌రెడ్డి, ఎస్సై నరసింహుడు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## శైవ క్షేత్రంలో ఉచిత వైద్యశిబిరం : డాక్టర్ రమేష్‌రెడ్డి

పీలేరు, మార్చి 09 ప్రభాతవార్త



తలపుల పంచాయతీ పరిధిలోని అడవిపల్లె సమీపంలో వెలసిన శ్రీశ్రీశ్రీ మద్దుండాల మల్లేశ్వరస్వామి సన్నిధిలో మహాశివరాత్రుల పర్వదినంలో భాగంగా శనివారం తలపుల పీహెచ్‌సీ వైద్యాధికారి రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో భక్తుల అవసర నిమిత్తం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. పారామెడికల్ సిబ్బంది వచ్చే భక్తులకు వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత, వాటి ఆవశ్యకత, వడదెబ్బకు లోను కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు, వివిధ రకాల చిరు వ్యాధులతో బాధపడుతున్న 162మందికి సూచనలు సలహాలుతో పాటు మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, ఏఎన్ఎం షామున్నీసా, నాగవేని, కుముదా, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్నను మరోసారి సీఎంగా ఆశీర్వదించండి

పీలేరు, మార్చి 09 ప్రభాతవార్తః



పీలేరు ప్రాంతంలో జరిగిన అభివద్దిని చూసి రాష్ట్ర సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రెండవ సారి మనసారా ఆశీర్వదించాలని పంచాయతీరాజ్ జిల్లా అభివద్ది సలహా మండలి సభ్యులు డాక్టర్ హబీబ్ బాషా అన్నారు. శనివారం పట్టణంలోని పెద్దమసీదు వీధి, జెండామాను వీధి, పాతబస్టాండు తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.నవశకానికి, యువతరానికి ఆదర్శంగా పేదవారికి అండగా నేను ఉన్నానని ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి చిన్న, పెద్ద పనులు, రెవెన్యూ పనులకు మండల కేంద్రాలకు వెళ్లాల్సిన పనిలేకుండా ప్రతి పంచాయతీలో సచివాలయ వ్యవస్థలను తెచ్చిన ఘనత సీఎం జగన్‌దేనన్నారు. మనకు సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగా లంటే మనం దరం కలిసి రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని మరోసారి గెలిపించి సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి సీఎం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ ఎన్‌వి.చలపతి, ఎంపీటీసీ ఇబ్రహీం, వార్డు మెంబర్లు ఆబీద్, రమణ, ఏఎంసీ డైరెక్టర్ మునీర్, రహంతుల్లా, మహబూబ్ బాషా జిలాని, రఫి, షఫీ, ముస్తక్, హరిప్రసాద్‌రెడ్డి, రమణ, మల్లికార్జున , మహిళలుపాల్గొన్నారు.

## పొలతల శ్రీమల్లేశ్వర స్వామి హుండీ లెక్కింపు..

పెండ్లిమర్రి, మార్చి 9, ప్రభాతవార్త



పొలతల శ్రీ మల్లేశ్వర స్వామి హుండీ లెక్కించగా రూ.26,18,389 ఆదాయం వచ్చినట్లు ఆలయ చైర్మన్ అంబటి నాగమల్లారెడ్డి, ఆలయ కార్యనిర్వా హణాధికారి శ్రీనివాసులు తెలిపారు. శివరాత్రి ఉత్సవాల సందర్భంగా సేవా టికెట్ల వలన రూ.10,82,160, తాత్కాలిక హుండీలలో రూ.11,38,124, లడ్డు ప్రసాదాల వలన రూ.3,52,500, తాత్కాలిక అంగళ్ల ద్వారా రూ.45,600 కలిపి రూ.26,18,389 వచ్చిందన్నారు. ఈ మొత్తాన్ని దేవస్థానం అకౌంట్‌లో జమ చేస్తామన్నారు. శివరాత్రి ఉత్సవాలను జయప్రదం చేసిన జిల్లాలోని ఉన్నతాధికారులకు, వారి సిబ్బందికి పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## టీడీపీలో చేరిన కాంట్రాక్టర్ నరసింహారెడ్డి



బద్వేలు అర్బన్, మార్చి 09 ప్రభాతవార్త

: బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు అశోక్ నగర్‌లో శనివారం సాయంత్రం వైసీపీ నుంచి ప్రముఖ కాంట్రాక్టర్ ఊరిబిండి (లారీ) నరసింహారెడ్డి, మనోహర్‌రెడ్డిలతో పాటు పలువురు టీడీపీ యువనేత రితేష్‌కుమార్‌రెడ్డి, అభ్యర్థి బొజ్జా రోశన్న ల ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. ప్రజా ఆశీర్వాద యాత్ర లో భాగంగా అశోక్ నగర్‌లో నిర్వహించిన ఇంటింటి ప్రచారం లో ప్రముఖ కాంట్రాక్టర్ ఊరిబిండి నరసింహారెడ్డి కుటుంబ సభ్యులు బాణాసంచా కాల్చుతూ టీడీపీ నాయకులకు ఆహ్వానం పలుకుతూ శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం రితేష్‌రెడ్డి చేతుల మీదుగా పార్టీలోకి ఆహ్వానం పలికారు. అనంతరం కాంట్రాక్టర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ వైసీపీ విధివిధానాలతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని, పట్టణంలో భూ కబ్జాలు అధికమయ్యాయని, అకాశాన్నంటే ధరలతో సామాన్యులు ఇబ్బందులు పడుతున్నా రని, రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని ఇందుకు ముఖ్యమంత్రిగా చంద్రబాబును గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పీవీఎన్. ప్రసాద్, గుర్రంపాటి వెంగళరెడ్డి, సింగసాని విజయ్‌కుమార్, షరీఫ్, పెద్దిరెడ్డి చెన్న క్రిష్ణారెడ్డి, అరవ శ్రీనివాసుల రెడ్డి, రాం భూపాల్‌రెడ్డి, యానాదిరెడ్డి, మురారిశెట్టి వెంకటేశ్వర్లు , జోగిరెడ్డిపల్లె ప్రముఖ కాంట్రాక్టర్ బీరం రవిశంకర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పార్థసారథి, సుబ్బరాయుడు, అలంగీర్ బాష , జహంగీర్ బాష, వెంకటసుబ్బయ్య, పోరుమామిళ్ల క్రిష్ణారెడ్డితో పాటు పలువురు టీడీపీ నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణులందరూ అభివృద్ధి చెందాలి

### : రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ పవిత్ర

బ్రహ్మంగారిమఠం, మార్చి 09 ప్రభాతవార్త



శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారిని మహ శివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ పవిత్ర , తన భర్త మురళి కృష్ణ ,రాష్ట్ర వి రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ గొడ్లవీటి సుబ్రమణ్యంతో కలిసి వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ మర్యాదలతో దేవస్థానం వారు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేపట్టారు. అలాగే రాష్ట్రంలోని విశ్వబ్రాహ్మణులందరూ అభివృద్ధి చెందాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని విశ్వబ్రాహ్మణులు చేతివృత్తులు, స్వర్ణ కార్మికులు వైస్సార్ సీపీ ప్రభుత్వంలో ఎంతో లబ్ది చేకూరిందని రాబోయే సార్వత్రిక ఎన్నికలలో మరళా వైసీపీకి విశ్వబ్రాహ్మణులంతా జగన్‌కు ఓటేసి ముఖ్యమంత్రిని చేయాలని విశ్వబ్రాహ్మణుల సమస్యలను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సహాయ సహకారాలతో సమస్యను తెలియజేస్తే ముఖ్యమంత్రి జగన్ వద్దకు వెళ్లి మన సమస్యలు పరిష్కరించేందేవిధంగా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కడప విశ్వబ్రాహ్మణ సంఘం ప్రెసిడెంట్ జగన్ మోహన్ ఆచారి, బ్రహ్మంగారిమఠం టౌన్ ఎంపీటీసీ మనోహరాచారి, విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు చెరువుపల్లె ప్రతాప్ ఆచారి, నుస్సుం వీరభద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి నిర్వచనం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ

### : 12 వ వార్డు ఇన్‌చార్జి తోట నాగేశ్వరరావు

బద్వేలు, మార్చి 09 ప్రభాతవార్త



రాష్ట్రాబివృద్ధి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఏ పార్టీ అధికారం చేపట్టినా పథకాలన్ని అటకెక్కుతాయని మున్సిపాలిటీలోని 12వ వార్డు ఇన్‌చార్జి తోట నాగేశ్వరరావు అన్నారు. ప్రస్తుతం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి పేదవాడికి నేరుగా అకౌంట్లలోకి డబ్బులు పంపిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వంలో ఎన్ని ఇబ్బందులు పడ్డామో చూడ డం జరిగిందని, జగన్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రం దేశంలోనే మొదటిస్థానంలో పయనిస్తుందన్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి బద్వేలుపై ప్రత్యేక దృష్టిపెట్టి రూ.130 కోట్ల మంజూరు చేయించి మున్సిపాలినవరత్నాలలో భాగంగా అవ్వా,తాతలకు పెన్షన్ పెంపు, అమ్మ ఒడి , విద్యాదీవెన క్రింద ప్రతి విద్యార్థికి చవుకునేందుకు డబ్బులు అందించడం, రాష్ట్రంలోని గూడులేని ప్రతి పేదవాడిని గుర్తించి పక్కా ఇళ్లు కట్టించి ఇవ్వడం, సచివాలయ వ్యవస్థ ద్వారా మద్యలో దళారి వ్యవస్థ లేకుండా నేరుగా ప్రజలే ప్రయోజనాలు పొందేలా చూడడం, కాపునేస్తం , వసతి దీవెన, నాడు-నేడు పథకం కింద పాఠశాలల అభివృద్ధి, ఇంగ్లీషు మీడియం విద్య, విద్యార్థులకు చక్కటి మధ్యాహ్న భోజనం, చదువులో మరింత రాణించేందుకు వారికి ట్యాబ్‌లు అందజేత, ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా సామాన్యులు తమ పనులు మానకుని కార్యాలయాల చుట్టూ తిరిగే పనితప్పిందని సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలన్నా, ప్రజలు మరిన్ని సంక్షేమ ఫలాలు పొందాలన్నా వైసీపీని మరోసారి గెలిపించుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు.

## ప్రజా ఆశీర్వాద యాత్రకు అనూహ్య స్పందన

బద్వేలు, మార్చి 09 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ చేపట్టి ప్రజా ఆశీర్వాదయాత్రకు అనూహ్య స్పందన వస్తోంది. ఆ యాత్రలో భాగంగా శనివారం పట్టణంలోని చాకలి వీధి, చౌడమ్మ వీధి, అశోక్ నగర్, జాంబవంత నగర్, రూపరాం పేట, దూదేకుల వీధి, తదితర వీధులలో ఆశీర్వాద యాత్ర కొనసాగింది. ఈ యాత్రనుద్దేశించి తెలుగుదేశం పార్టీ యువనేత రితేష్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి రోశన్నలు మాట్లాడుతూ వైసీమ హయాంలో బడుగు, బలహీన వర్గాలతో పాటు సమాజంలోని అన్ని వర్గాల వారు ఇబ్బందులకు గురవుతున్నారని, ఎక్కడ చూసినా భూ కబ్జాలు, అక్రమ కేసులు తప్ప ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. తమ పార్టీని గెలిపిస్తే తాను, ఎమ్మెల్యే అభ్యర్థి రోశన్న ప్రత్యేక చొరవ తీసుకుని పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజులలో పట్టణ అభివృద్ధికి పూనుకుంటామన్నారు.వైసీపీ హయాంలో రాష్ట్రం 20 సంవత్సరాలు వెనక్కు వెళ్లిందన్నారు. ఆ పార్టీ పాలనకు రోజులు దగ్గరపడ్డాయన్నారు.ప్రజల హక్కులను కాపాడేందుకు టీడీపీ ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఏదేమైనా అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని, అభి వృద్ధి, సంక్షేమం పార్టీకి రెండు కళ్లలాంటివన్నారు. కావున ప్రతి ఒక్కరూ తమ ఓటును సైకిల్ గుర్తు పై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మురళి కోచింగ్ సెంటర్ రూ.50 వేలు విరాళం


లక్కిరెడ్డిపల్లె,మార్చి 09,ప్రభాతవార్త:

రాయలసీమకే తలమానికంగా పేరుగాంచిన లక్కిరెడ్డిపల్లె అనంతపురం గంగమ్మ జాతరకు వచ్చే భక్తుల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేయనున్న త్రాగు నీరు,మజ్జిగ కొరకు రాయచోటి పట్టణంలోని మురళి సైనిక్ అండ్ నవోదయ కోచింగ్ సెంటర్ యాజమాన్యం శనివారం రూ.50 వేలు విరాళంగా అందజేశారు.ఈ విరాళాన్ని పిఆర్‌టియు రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్,ఓపెన్ స్కూల్స్ అన్నమయ్య జిల్లా కోర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజు చేతుల మీదుగా లక్కిరెడ్డిపల్లె మానవతా,అయప్ప సేవా సమితి, గంగమ్మ ఆలయ సమితి సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మురళి కోచింగ్ సెంటర్ డైరెక్టర్ కొండూరు మురళీమోహన్ రాజు,పిఆర్‌టియు నేతలు వేణుగోపాలరావు, శ్రీనివాసులు, శివశంకర్ రెడ్డి, రవి, రామచంద్ర, నలంద స్వామి, గంగరాజు నరసింహారాజు, గంగమ్మ ఆలయ చైర్మన్ రెడ్డయ్య, ఆలయ ఈఓ రవీంద్ర రాజు, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ

### ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి

మైదుకూరు మార్చి 9, ప్రభాతవార్త



మైదుకూరు మునిసిపాలిటీ నంద్యాల రోడ్డులో గల ఈద్గా ప్రహరీ గోడ నిర్మాణానికి ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి శనివారం భూమిపూజ చేశారు, ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ మైదుకూరులో ఈద్గా చాల పురాతకమైనదని, ముస్లిం సొదరులు ప్రతిసంవత్సరము ఇక్కడకువచ్చి ప్రార్ధనలు చేసుకునేవారని నియోజకవర్గ పరిధిలో దాదాపు 12వేల మంది ముస్లిం సొదలరులు ఇక్కడ వస్తుంటాన్నారు. ఎంపి.అవినాష్‌రెడ్డి,జిల్లా కలెక్టర్ విజయరామరాజు సహకారం తో 2.5లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన ఈ ప్రహరీ గోడకు భూమి పూజ చేస్తన్నట్లు తెలిపారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముస్లిం మైనారిటిలకు 4శాతం రిజర్వేషన్ కల్పించాడని ఆయన బాటలో నడుస్తున్న సిఎం జగన్మోహన్ రెడ్డి మైనార్టిలను అన్ని విధాల ఆదుకుంటున్నారన్నారు.ఈ ప్రహోరి నిర్మాణం వలన జంతువులు లోనికి రాకుండా ఉంటాయన్నారు.ఈ గోడను ఎప్రెల్‌లో వచ్చె రంజాన్ నాటికి పూర్తి చేసి ఆ రోజు నాటికి సుందరంగా తీర్చిదిద్ది ముస్లిం సోదరులు ప్రార్దనలు చేసుకొవడానకి వీలుగా తయారు చేస్తామన్నారు. చంద్రబాబునాయుడు గురించి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎప్పుడు ఎపార్టీతో చేతులు కలుపుతాడో ఆయనకే తెలియదని, ఉసరవేల్లి ఎవిధంగా అయితె రంగులు మారుస్తుందో ఈయన కూడా పార్టీనీ మారుస్తుంటాడన్నారు. కాబట్టి ప్రజలు ఎవరు ఆయను నమ్మరన్నారు.2014 ఎన్నికల్లో బిజెపితో పోత్తు పెట్టుకుని నరెంద్రమోడిని తిట్టారు.ఇప్పుడెమో 3రోజుల నుండి వారి చుట్టు తిరుగు తున్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మెన్ శ్రీమన్నారాయణరెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మెన్ మహబుబ్ షరీఫ్, మహమ్మద్ గౌస్, అచ్చుకట్ల కరీముల్లా,అబుబకర్ సిద్దిక్,మూలే భరత్ రెడ్డి,వక్ఫ్ బోర్డు చైర్మెన్ దస్తగిరి తదితర ముస్లిం సొదరులు వైఎస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## మహిళకు రూ.10లక్షల సియం సహాయనిధి

రాజుపాళెం,మార్చి9,ప్రభాతవార్త



మండల పరిదిలోని వెంగళాయపల్లె గ్రామానికి చెందిన మాధవి అనే మహిళ కు శనివారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి మ్యుమంత్రి సహానిధి రూ.10 లక్షల చెక్కును అందించారు. ఈసందర్బంగా బాధిత మహిళ మాట్లాడుతూ సంతోషను వ్యక్తపరుస్తూ కష్టాలు ఎదుర్కొని నష్టాలలో ఉన్న మాకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.10 లక్షలు తెప్పించినందుకు ధన్యవాధాలు తెలుపుతూ దీనంతటికి కారణమైన వెంగళాయపల్లె సర్పంచ్ రేణుకమ్మ, కిరణ్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాసుల రెడ్డి,వెంకటరామిరెడ్డి మాచిన్నారుల ఆరోగ్య సమస్యలతో కష్టాలు నష్టాలు పాలైన నాకు మాకుంటంబనకు అండగా నిలిచి ఈ జగనన్న సహాయంనిధి నేడు అందుటకు తీసుకున్నచర్యలు చేసిన మేలు మరువరానిదని వారికి ఎంతో ఋణపడి ఉంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చేర్మేన్ లక్ష్మీదేవి,సర్పంచ్ రేణుకమ్మ తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా మాలె పెద్దయ్యస్వామి జాతర

చిన్నమండెం, మార్చి 9(ప్రభాతవార్త):



మండలంలోని దేవగుడిపల్లె గ్రామం చింతోళ్లమాలిలో వెలసిన మహిమా న్వితుడు మాలి పెద్దయ్యస్వామి జాతర శనివారం అత్యంత ఘనంగా దేవరెద్దు పూజారి చింత శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి ఏడాది శివరాత్రి మరుసటి రోజు ఈ జాతర జరుగుతుంది. ఈ సందర్భంగా శివరాత్రి రోజు దేవగుడిపల్లె గ్రామంలో వెలసిన దేవరింటిలో గ్రామస్తులు సాయంత్రం చలగొలమ్మ అను దేవతను కొలువు తెరుస్తారు. అక్కడ రాత్రి కొబ్బరికాయలు కొట్టి మొక్కుకుని జల్లావాండ్లపల్లెలో ఉన్న దేవరెద్దును బ్యాండు వాయిద్యాలు, బాణసంచాలు కాలుస్తూ దేవగుడిపల్లెకు తీసుకొస్తారు. ఆ రాత్రి అక్కడే ఉండి శనివారం తెల్లవారుజామున మాలేకు కురవపల్లె మీదుగా మెరవణిగా తీసుకెళ్తారు. అప్పటి నుండి జాతర సాయంత్రం వరకు అత్యంత ఘనంగా జరిగింది. మొక్కుబడులు ఉన్న వారు జాతరకు వచ్చి కోనేరులో మునిగి, గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి స్వామికి వెండి గొడుగులు, కాళ్ల కంకణాలు సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఆదివారం ఉదయం మాలి నుండి దేవరెద్దు మెరవణి గా బయలుదేరి జల్లావాండ్లపల్లెకు చేరుకోవడంతో జాతర ఉత్సవాలు ముగుస్తాయి. ఆదివారం సాయంత్రం మాలిలో గంగదొడ్డి కార్యక్రమం నిర్వహి స్తారు. అక్కడ మాంసాహారం వడ్డిస్తారు. అక్కడ భోజనం చేసిన వారికి సకల రోగాలు పోతాయని గ్రామస్తుల నమ్మకం.


### ప్రత్యేక పూజలు చేసిన మండిపల్లి కుటుంబసభ్యులు అన్నదానం ఏర్పాటు



మండలంలోని దేవ గుడి పల్లె గ్రామం చింతోళ్ల పాల పెద్దయ్య స్వామి గుడి దగ్గర మహా శివరాత్రి సందర్భంగా జరుగు జాతరలో శనివారం రాయచోటి నియో జకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాం ప్రసాద్‌రెడ్డి పాల్గొని పెద్దయ్య దేవరెద్దుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మొక్కుకున్నారు. అనంతరం రాం ప్రసాద్‌రెడ్డి భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అక్కడికి వచ్చిన భక్తాదులకు స్వయంగా అన్నం వడ్డించారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ త్వరలో జరగబోయే ఎన్నికలలో తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## భరత్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం

### శ్రీకాంత్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర సోషియల్ మీడియా కన్వీనర్ సజ్జల భార్గవ్‌రెడ్డి



గాలివీడు, మార్చి 8(ప్రభాతవార్త):

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన జిల్లా వైఎస్ఆర్‌సీపీ సోషల్ మీడియా కోకన్వీనర్ మలసాని భరత్‌కుమార్‌రెడ్డి కుటుంబసభ్యులకుఅ ఒడగా ఉంటామని భరత్ మృతితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషియల్ మీడియా మంచి సైనికుడిని కోల్పోయిందని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర సోషియల్ మీడియా కన్వీనర్ సజ్జల భార్గవ్‌రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం గాలివీడు మండలం అరవీడు గ్రామంలో భరత్‌కుటుంబసభ్యులను మండల వైకాపా కన్వీనర్ మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రమేష్‌రెడ్డి తదితర స్థానిక పార్టీ నాయకులు సోషల్ మీడియా వాలంటీర్లతో కలిసి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర సోషియల్ మీడియా కన్వీనర్ సజ్జల భార్గవ్‌రెడ్డిలు పరామర్శించారు. అతని మృతి పట్ల సంతాపం తెలిపి వారి కుటుంబానికి తోడుగా అండగా ఉంటామన్నారు. భరత్ చిత్రపటం వద్ద అనంతరం సమాధి వద్ద శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. వీరి వెంట పార్టీ నాయకులు అమరనాథరెడ్డి, మధుసూధన్‌రెడ్డి, వైసీపీ మండల మైనార్టీ యువనాయకుడు ఎస్‌కె నిజాముద్దీన్, పార్టీ సోషియల్ మీడియా కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

